నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 02, ఏప్రిల్ 2024 పేజీలు - 8

## తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు



### కలెక్టర్ దాసరి హరిచందనా

నల్గొండ జిల్లా బ్యూరో

సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో తాగునీరు. యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వేసవిలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై హైదరాబాద్ నుండి అన్ని జిల్లాలల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుం డా సమ్మర్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ వీడియా కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. పూర్ణచందర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ విధానం పై అవగాహన కార్యక్రమము

### – కలెక్టర్ హనుమంతు కే.జెండగే



భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ఃరానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజు నిర్వహించే విధల పట్ల ఇ.వి.ఎం యంత్రాల పని తీరుపై సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ హనుమంతు కే.జండగే ప్రీసైడింగ్,అసిస్టెంట్ ప్రీసైడింగ్ అధికారులకు సూచించారు.భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో భువనగిరి,ఆలేరు నియోజక వర్గాలకు సంబందించిన ప్రీసైడింగ్,అసిస్టేంట్ ప్రీసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానంపై జరిగే రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంబించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాటలాడుతు జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు 1052 మంది ప్రీసైడింగ్ అధికారులు, 1054 మంది అసిస్టేంట్ ప్రీసైడింగ్ అధికారులలకు శిక్షాణ కార్యక్రమమును నిర్వహిస్తున్నట్టు తెల్పారు.ఎన్నికల నిర్వహణలో పి.ఓ ఎ.పి.ఓ అధికారుల పాత్ర కీలకం అని ,పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల పూర్తి అవగాహన పోందాలని,బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు,వి.వి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం ,మాక్ పోలింగ్ నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని,ప్రీసైడింగ్ అధికారులు హ్యాండ్ బుక్కులో ప్రతి అంశాన్ని తెలుసుకుని ఉండాలని,సోలింగ్ సామాగ్రిని సమకూర్చుకోవాలని, ఫారములు, కవర్స్, మెటిరియల్స్,ఇవిఎం యంత్రాలలో క్లోజ్,రిజల్టు,క్లియర్ వ్యవస్థలపై,వీవీ ప్యాట్‌లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్‌పై అవగాహన పోందాలని,పోలింగ్ ముందు మాక్ పోలింగ్ నిర్వహించాలని,

మిగతా 2లో

## ప్రజా సమస్యల పరిష్కారానికి భాదితులకు అండగా ఉంటాం

### ఫిర్యాదులపై స్పందిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండ జిల్లా బ్యూరో

సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై వచ్చిన దాదాపు 25 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను, ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతి భద్రతల



పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

## ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్‌లు

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గోండ జిల్లా, మేజర్‌న్యూస్ ః మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో జిల్లా వ్యాప్తంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి చలనాలు విధించడంతో పాటు కోర్టులో హజరు పరుస్తున్నట్లు జిల్లా ఎస్పీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చ్ నెలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 457 మంది పట్టుబడగా వీరిని కోర్టులో హాజరపరచగా 07 గురికి ఒక రోజు 4 గురికి 2 రోజులు, ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష, జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన వ్యక్తులకు జరిమానా విధించారని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రతి రోజు

మిగతా 2లో



## హరితం బొక్క పాలు

### చెట్లను ఇష్టానుసారంగా నరికివేత

### అక్రమ రవాణా మామూళ్ల మత్తులో

### అటవీ శాఖ అధికారులు





నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం వాతావరణ కాలుష్య నివారణ కోసం బడ్జెట్లో లక్షల కోట్లు వెచ్చించి హరిత తెలంగాణే ధ్యేయంగా తెలంగాణ ప్రాంతంలో అటవీ విస్తీర్ణం పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తూ హరితహారంలో భాగంగా నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను నాటి పెంచి అన్ని గ్రామాలలోని గ్రామ పంచాయతీలలో హరితవనంను ఏర్పాటు చేసి మొక్కలకు రక్షణ కల్పిస్తూ నాటి పెంచుతున్నారు. ప్రతి మండలానికి ఒక ప్రత్యేక హరిత వనం కూడా ఏర్పాటు చేసి ఉపాధి హామీ సిబ్బందితో మొక్కలను నాటి మొక్కలను నర్సరీలలో పెంచి వర్షాకాలపు సీజన్లో వివిధ ప్రదేశాలలో నాటి వాటిని సంరక్షించే బాధ్యత ఉపాధి హామీ అధికారులు తీసుకొని వారి పర్యవేక్షణలో సంరక్షిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్య సాధన కోసం గ్రామపంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, ఏపీఓ, ఎంపీడీవోల వంటి అధికారుల పర్యవేక్షణలో, ప్రభుత్వ భూములలోను వివిధ ఖాళీ ప్రదేశాలలోనూ, రోడ్డుకి ఇరువైపులా పాఠశాలల్లోనూ గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన హరిత వనంలోనూ

మిగతా 3లో

## రైతులు ఇబ్బంది పడకుండా అన్ని ప్రాంతాలలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి




అన్ని ప్రాంతాల్లో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం ఆమె హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో యాసంగి ధాన్యం కోనుగోలు కేంద్రాల ప్రారంభం, తాగునీరు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన తదితర అంశాలపై వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియా కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో పాటు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, డిఆర్‌డిఏ పిడి నాగిరెడ్డి, డిపిఓ మురళీ, డి ఎస్ ఓ వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూస్, విద్యాశాఖ మెడికల్ అండ్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

02-04-2024 మంగళవారం

# కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

## చక్రవాకం నటుడు సెల్వరాజ్ ప్రత్యేక పూజలు

## ఆరవ రోజు కొండపైకి పోటెత్తిన భక్తులు




చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకండ్ల, మాల్ వెంకటేశ్వర నగర్ కొండపైన ఉన్న వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా 6వ రోజు భక్తులు పోటెత్తారు. ఉదయము వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం వేద బ్రాహ్మణులు రుద్ర హోమం నిర్వహించారు. హోమం అనంతరము తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా చక్రవాకం సీరియల్ నటుడు సెల్వరాజ్ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, ఆలయ ధర్మకర్తలు ఘనంగా స్వాగతం పలికి, పూజా అనంతరము శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. చైర్మన్ ఊరే శ్రీదేవి లక్ష్మణ్ దంపతులు, మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు, వర్తక సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ ధర్మకర్తలు, వేద బ్రాహ్మణులు, మహిళలు, పూజారులు తదితరులు ఉన్నారు.

# రిసెప్షన్‌లో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం నసర్లపల్లి బాలాజీ తండా రమావత్ మాద్య నాయక్ కమ్లీ కుమారుడు హన్మంతు - పల్లవి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చెట్టిపల్లి రాములు, పంబాలి వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకులు మేకల వెంకటయ్య, రమావత్ బాలాజీ నాయక్, జైపాల్, మోహన్, కిషన్, గోపాల్, సుదీర్, చింటు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న బట్టు అనురాధ కిషన్ రెడ్డి దంపతులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా కమిటీ ఆహ్వానం మేరకు వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మాడుగుల మండలం కొలుకులపల్లి మాజీ సర్పంచ్ బట్టు అనురాధ కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి ప్రజెంట్ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ధర్మకర్తలు దంపతులకు దేవుని మేమంటూ ఇచ్చి సన్మానించారు. ఇలాంటి బ్రహ్మోత్సవాలు ఏర్పాటు చేసినందుకు ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్‌కు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని కిషన్ రెడ్డి అన్నారు.

# తాగునీటి సమస్య లేకుండా చూడాలి



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః సోమవారం మండల పరిషత్తు అడవిదేవులపల్లి కార్యాలయంలో త్రాగునీటి సమస్యలపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేయనైనది. ఇందులో భాగంగా రోజు వారి అంశాలు 2 కాలమ్స్ ప్రోఫార్మా పై (జిల్లా కలెక్టర్ కార్యాలయంనకు పంపుట) మంచినీటి సమస్యలపై గ్రామ పంచాయతీ వారీగా సమీక్షించనైనది. మోటర్ల రిపేరులు, బోరు రిపేరులు, పైపు లీకేజీలు ఇతర సమస్యలపై చర్చించి సమీక్షించనైనది. ఎంపీడీవో పి. కరుణాకర్ రావు, ఎంపీవో మోసిన్ బిన్ అహ్మద్, ఏఈ ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు.

# గంగమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు



మిర్యాలగూడ మేజర్ న్యూస్ః యాద్గార్‌పల్లి గ్రామంలో గంగమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి ఈ రోజు యాద్గార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయకర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ జాతర ప్రతి సంవత్సరం చాలా ఘనంగా జరుపుకుంటారు. గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ మనందరిపై ఉండాలని కోరుకుంటూ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపిటిసి గాయం రజిత, ఎంపిటిసి అప్పనబోయిన వెంకటమ్మ, వెంకటయ్య, బంటు రామచంద్ర, చిమట ఆంజనేయులు,తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 40 రోజుల ఉపవాస దీక్షల్లో పాల్గొన్న క్రైస్తవులకు కృతజ్ఞతలు

## నయానగర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి.ఏసయ్య

కోదాడ, మేజర్ న్యూస్ : 40 రోజుల ఉపవాస దీక్షల్లో పాల్గొన్న క్రైస్తవులకు నయానగర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి ఏసయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ప్రార్థనల్లో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. దేశం కోసం, ప్రజలందరి కోసం ప్రార్థించినట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రజల సంక్షేమం కోసం ప్రార్థన చేసినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు, ఈస్టర్ వేడుకలు జరుపుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు.



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో

# ఘనంగా మంత్రి ఉత్తమ్ పద్మావతి పెండ్లి రోజు వేడుకలు

## అనాధ పిల్లలకు అన్న ప్రసాదం అందజేత



హుజూర్‌నగర్ మేజర్ న్యూస్ః హుజూర్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్, పద్మావతిల పెండ్లిరోజు సందర్భంగా సోమవారం యూత కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కుక్క డప్పు మహేష్, పట్టణ యూత్ అధ్యక్షులు ఆవుల హరికృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని అనాధ శరణాలయంలోని అనాధ పిల్లలకు అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ దంపతులకు అనాధ పిల్లలు వివాహ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ దంపతులకు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నగాని వెంకన్న, కస్తాల దిల్, జక్కుల సందీప్ పాల్గొన్నారు.

# పోలింగ్ విధానం పై అవగాహన కార్యక్రమము

(మొదటిపేజీ తరువాయి)

మాక్ పోలింగ్ సమయంలో కనీసం 50 ఓట్లు వేయాలని,నిర్ణిత సమయానికి పోలింగ్ ప్రారంబమైయ్యోలా చర్యలు తీసుకోవాలని,ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్టమెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెల్పారు.చూపేలేని, దివ్యాంగుల ఓటర్లు సహాయకుడితో ఓటు వేసేందుకు ఫామ్-14-ఏ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. అన్ని పత్రాలను సీల్ చేయాలని తెల్పారు. ఎన్నికలలో పాల్గోనే వారు తప్పకుండ తమ ఓటును వినియోగించుకోవాలని, అందుకు ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగినదని తెల్పారు.ఈ శిక్షణ కార్యక్రమములో జిల్లా స్దానిక సంస్ధల ఆదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా విద్యా శాఖ అధికారి నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్‌లు

(మొదటిపేజీ తరువాయి)

అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. మద్యం తాగి డ్రైవ్ పరీక్షలలో పడ్డుబడిన వారందరి రోడ్డు ప్రమాదాల పట్ల ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో వారి ఫ్యామిలీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడంతోపాటు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఎల్‌సిడి ప్రాజెక్టర్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణిపై నెగ్గిన అవిశ్వాసం

చండూర్ మేజర్ న్యూస్ః మండల పరిషత్ కార్యాలయంలో కోర్టు ఆదేశాల మేరకు ఆర్డీవో సోమవారం అవిశ్వాస సమావేశం నిర్వహించారు. మొత్తం పదిమంది ఎంపీటీసీలకు గాను 9 మంది హాజరయ్యారు. ఎంపీపీ పల్లె కళ్యాణి గైర్హాజరయ్యారు. అవిశ్వాసానికి మద్దతుగా 9మంది ఎంపిటీసీలు చేతులెత్తారు. ఇందులో 6గురు బీఆర్ఎస్ ఎంపిటిసిలు కాగా ముగ్గురు కాంగ్రెస్ ఎంపీటీసీలు ఉన్నారు. త్వరలో ఇంఛార్జీ ఎంపీపీ బాధ్యతలను వైస్ ఎంపీపీకి అప్పగించనున్నారు. ఈ నెల 4న వైస్ ఎంపీపీ అవ్వారి గీత అధ్యక్షతను జనరల్ బాడీ సమావేశం జరగనుంది.

# రైతులను పట్టించుకోని కాంగ్రెస్

## నల్గొండలో బిఆర్‌యస్ జెండా ఎగురుతుతుంది

### తారకరామారావు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం. ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి. ఎంపీ లింగయ్య యాదవ్, నల్గొండ ఎంపీ అభ్యర్థి కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు. ఓటమిపై బాధ పడొద్దు, రెట్టింపు ఉత్సాహంతో పోరాటం చేద్దాం. మేము ఇచ్చిన ఉద్యోగాలకు సీఎం రేవంత్ ఆర్డర్ పత్రాలు ఇచ్చి గొప్పలకు పోతున్నాడు. ఉద్యోగాలు ఇచ్చి కూడా మనం ప్రచారం చేసుకోలేకపోయాం. నిరుద్యోగులను, ఉద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ లాభం పొందింది. కేసీఆర్ ఉన్ననీన్నాళ్ళు అన్నదాతలకు స్వర్ణయుగం అయింది. నల్గొండలో చివరి భూములకు కూడా నీళ్లిచ్చిన ఘనత కేసీఆర్‌ది. ఇకనైనా మనం చేసిన పనులను ప్రజలకు చెప్పుకుందాం. ఉమ్మడి నల్గొండలో 3 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినం. కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలకు ప్రజలు బోల్తా పడ్డారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. మళ్ళీ ఉల్లల్లో బోర్లు బండ్ల మోతలు వినబడుతున్నాయి. రైతుల రుణమాఫీ చేస్తాం అని కాంగ్రెస్ మోసం చేసింది. ఇవ్వాళ బ్యాంక్‌లు అన్నదాతలను పీడిస్తున్నాయ్ రైతుబంధు ఇవ్వకుండా మోసం చేశారు.

# హరితం బొగ్గు పాలు

(మొదటిపేజీ తరువాయి)

నాటించి పెంచే బాధ్యత ఈ శాఖ అధికారులు తీసుకుంటే, వీటిని అన్నింటిని రక్షించాల్సిన అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఇష్టానుసారంగా అడవులు నరికివేతకు గురి అవుతున్నాయి. ఇష్టానుసారంగా నరికివేస్తూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అధికారులు అడవులలో అటవీక జంతువులను రక్షించాల్సిన అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో హరితం బొగ్గు వ్యాపారుల చేతిలో కలపను అక్రమంగా తరలించే వారి చేతిలో హరించి పోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక శాఖ అధికారులు నాటుతుంటే ఇంకొక శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నరికివేతకు గురి అయితే పర్యావరణాన్ని కాపాడేది ఎలా అని ప్రజలు అంటున్నారు. ఎటువంటి అనుమతులు లేకున్నా, బొగ్గుబట్టి వ్యాపారం చేసేవారు కలప ఇతర అవసరాలకు వినియోగించుకునే వారు సైతం చెట్లను ఇష్టానుసారంగా నరికి వేస్తున్నారు. మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు అక్రమ వ్యాపారస్తులను అనుమతులు అడిగితే అన్ని రకాల అనుమతులు ఉన్నాయని తప్పుడు సమాధానం చెబుతున్నారు. దొరికినప్పుడే సంబంధిత అధికారులతో కుమ్మక్కై గతంలో అనుమతి తీసుకున్నట్లు తప్పుడు ధృవీకరణ పత్రాలను అందజేసి అక్రమ వ్యాపారాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అక్రమ నరికివేత వ్యాపారస్తులతో పాటు అటవీ శాఖ అధికారులకు కూడా భాగస్వామ్యం ఉన్నదని ఆరోపిస్తున్నారు. అనుమతులు లేని బొగ్గుబట్టీల మామూళ్ల మత్తులో అధికారులు మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీలలో కొన్ని గ్రామాలలో రెండు మూడు ప్రదేశాలలో బొగ్గుబట్టిలను ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారు. ఇట్టి బొగ్గుబట్టీలకు కొన్ని రకాల కంపచెట్లు సర్కారు, తుమ్మలు వంటివి మాత్రమే అనుమతులు ఇవ్వాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో ప్రభుత్వం అనుమతించని భారీ వృక్షాలను సైతం అనుమతులు ఇస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని, ఆశయాన్ని నీరు గారుస్తున్నాయని, రక్షించాల్సిన అధికారులే చెట్లను హరింప చేయడం సోచనీయమని ప్రజలు అంటున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చెట్లను నరికి వేస్తున్న, తప్పుడు అనుమతులను అందజేస్తున్న అధికారులను, అనుమ తులు లేకున్నా అప్పటికప్పుడే అనుమతులను ఇస్తున్న వారిపై చర్యలు తీసుకొని పర్యావరణాన్ని, హరితవనాలను సంరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# సర్దార్ పాపన్న వర్ధంతి వేడుకలు

## ఘనంగా నిర్వహించాలి

నాగారం మేజర్ న్యూస్ః బహుజన విప్లవ వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ 314వ వర్ధంతి వేడుకలను గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించాలని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ సోమవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. మొఘల్ పాలకులకు తలవంచకుండా ఎదురొడ్డి పోరాడి ఏడేళ్లు గోల్కొండ కోటను చక్రవర్తిగా పరిపాలించిన గొప్ప యోధుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# రాములు గౌడ్‌ను పరామార్శించిన

## బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్



తుర్కపల్లి మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు ఔషగాని రాములు గౌడ్ గత కొంతకాలం నుండి అనారోగ్యంతో భాదపడడంను తెలుసుకున్న యాదాద్రిభువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్ పరామార్శించి, ధైర్యం తెల్పారు. అందరం అండగా ఉంటామని తెల్పారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు

## విడుదల చేయకపోతే

# రానున్న ఎన్నికలలో

# కాంగ్రేస్‌కు తగిన గుణపాటం తప్పదు



భువనగిరి మేజర్‌న్యూస్ఃగత బీఆర్ఎస్ పాలనలో విద్యార్థుల బకాయిలు 7200 కోట్లు ఉన్నాయని, ఎన్నికల సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు అని చెప్పిన నేటికి కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పాడి 100 రోజులు దాటిన బకాయిలుగా ఉన్న 7200 కోట్లు తక్షణమే విడుదల చేయాలని ,లేనిచో రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీకి ఓటమి తప్పదు అని బీసీ విద్యార్ధి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని ఎస్వీ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాటలాడుతు 100 రోజులలో విద్యార్థులకు సంబందించిన ఫీజు బకాయిలను తీర్చుతామని చెప్పి, నేటికి 100 రోజులు పూర్తి అయిన కూడ ఫీజు బకాయిలను విడుదల చేయలేదని అన్నారు. కాని ఇందీరా గాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహలు వచ్చాయిగాని విద్యార్థుల సమస్యలు తీర్చలేదని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిజెపి-6, బీఆర్ఎస్-4, కాంగ్రేస్-2 సీట్లను బీసీలకు కేటాయించడం జరిగినదని తెల్పారు. రాజకీయం బీసీలకు అవకాశాలు ఇవ్వాలని, బీసీ కార్పోరేషన్లు 56కు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమములో ప్రజా సంఘాల ఐఖ్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, రాసాల యాదయ్య గౌడ్, నల్లమాసం నాదం, పరధీన్, మనోజ్, మురళి తదితరులు పాల్గోన్నారు.

# భక్తి శ్రద్ధలతో

# హజ్రత్ మౌలా షహదత్

భువనగిరి మేజర్‌న్యూస్ఃప్రవక్త మహమ్మద్ అల్లుడు హజ్రత్ మౌలా అలి షహదత్ ను పురస్కరించుకుని భువనగిరి పట్టణంలోని షీయా ముస్లీం సంఘం ఆద్వర్యంలో భువనగిరి పట్టణ విధులలో అత్యంత భక్తి శ్రద్దలతో కార్యక్రమమును నిర్వహించారు. పట్టణంలోని ఖాజీ మహిల్లాలోని బీబీ కా అలవా పీర్ల కొట్టం నుంచి జంఖన్ గూడెం అలావా మీదగా షీయా మసీద్ వరకు మాతం ప్రదర్శనను నిర్వహించారు. ఇందులో నోహ, మర్సియా, విషాద గీతాలు ఆలపించారు. యువకులు కత్తులతో ఎదపైన బాదుకున్నారు. ఈ కార్యక్రమములో షీయా మౌలానా శంస్ అబ్బస్ నఖ్వీ, అధ్యక్షులు సయ్యద్ రజా హుస్సేన్, కార్యదర్శి సయ్యద్ కల్బె హుస్సేన్, ప్రతినిధులు సయ్యద్ తఖీ హుస్సేన్, హైదర్ ఆలీ, అస్గర్ లాయిఖ్ అలి, సయ్యద్ అద్నాన్ రజా బాసిత్ అలి, అఘా మహేది పాల్గోన్నారు.

# సెయింట్ పీటర్స్ పాఠశాల

# విద్యార్థికి నవోదయ సీటుకు ఎంపిక

భువనగిరి(మోటకొండూర్) మేజర్‌న్యూస్ఃమండల కేంద్రంలోని ప్రైవేట్ విద్యా స్స్ద అయిన సెయింట్ పీటర్స్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి గండికోట యశ్వంత్‌కు 2024-25 సంవత్సరంనకు సంబంధించి చలకుర్తిలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు పొందినాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం అట్టి విద్యార్థిని ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మీసాల రాజయ్య మాటలాడుతు తమ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెల్పారు. తమ పాఠశాల గత 19 సంవత్సరాల నుండి ఎంతో మంది విద్యర్థులను తయారు చేసి ఉన్నత శిఖరాలకు పంపిన ఘనత కలదని తెల్పారు. అత్యుత్తమ ఉపాధ్యాయులతో నడపబడుతు, విధ్యార్థుల శ్రేయస్సే పరామావదిగా ముందుకు సాగుతున్నామని తెల్పారు. విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రకాలు విద్యార్థులను తయారు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులను కష్టంతో కాకుండ ఇష్టంతో చదువుకునే విధాంగా వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెల్పారు. ఇప్పటికే తమ పాఠశాల నుండి ఎన్నో అణిముత్యాలు తయారైనారని తెల్పారు. ఈ సన్మాన కార్యక్రమములో కరస్పాండెంట్ కానుకుంట్ల రవీందర్, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాల

# సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి మేజర్‌న్యూస్ఃమహనీయులు బాబు జగ్జీవన్ రావు, మహత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాతను ఈనెల 5వ తేది నుండి 14వ తేది వరకు జరిగే ఉత్సవాలను జయప్రదం చేయాలని భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్, బట్టు రామచంద్రయ్యపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉత్సవ కమీటి ఆద్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆనంతరం మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాటలాడుతు కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు మహనీయుల జయంతి ఉత్సవాలలో పాల్గోని విజయవంతం చేయాలని, అందుకు తగిన ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో బుగ్గ మైసయ్య, పాండు, కౌన్సిలర్ ఈరపాక నరసింహ, పడిగెల ప్రదీప్, సురపంగ శివలింగం, కర్తాల శ్రీనివాస్, ఇటుకల దేవేందర్ మాదిగా, దొడ్డి యాదగిరి, దుబ్బ రామకృష్ణ, సురపంగ సుబాష్, ఏశాల ఆశోక్, దేవరకొండ నర్సింహచారి, కుతాడి సురేష్, మంగ ప్రవీణ్, చందు, అన్నంపట్ల కృష్ణ, భానోత్ భాస్కర్ నాయక్, ధీరావత్ రాజేష్ నాయక్, నాగారం శంకర్, బర్రె నరేష్, చుక్క స్వామి, పులిగిళ్ళ బాలయ్య, శ్రీరాములు తదితరులు పాల్గోన్నారు.

# ఈ నెల 6న భారతీయ జనతా

# పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## టిఫిన్ బైఠక్ సన్నాహక సమావేశం

చండూర్ మేజర్ న్యూస్ః ఈ నెల 6న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆ రోజు చేయబోయే కార్యక్రమాలు, టిఫిన్ బైఠక్ గురించిన సన్నాహక సమావేశం మండల కేంద్రంలోని శీలా అనసూయ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ పాల్గొని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపుకొసం కార్యకర్తలు నాయకులు అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీన్ దూడల భిక్షం గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి బొమ్మరబోయిన రాజు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ముదిగొండ ఆంజ నేయులు, పందుల సత్యం, మాజీ మండల అధ్యక్షులు కాసల జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొబ్బల మురళీమనోహర్‌రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీన ర్ మాదగోని నాగార్జున నాయకులు పడసబోయిన శ్రీను,త నలపరాజు యాదగిరి, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లాబర్తి సంపర్క్ అభియాన్

మోత్కూర్ మేజర్ న్యూస్ః మండలంలోని పాలడుగు గ్రామంలో లాబర్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం కిసాన్, రూరల్ స్కీం డెవలప్‌మెంట్ ట్రైనింగ్, సోషల్ పెన్షన్, ఉపాధి హామీ, సబ్సిడిపై ఎరువులు, ఉజ్వల గ్యాస్ లబ్ది పొందుతున్న వారిని కలిసి వారితో 9090902024 నెంబర్‌కు మిస్ కాల్ ఇప్పించినట్లు మండల మహిళా మోర్చా బరిగల హేమలత, మండల ఉపాధ్యక్షుడు గూదే మధుసూధన్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎఈ్స మోర్చా కొంపల్లి గణేష్, కందుకట్ల అజయ్, ముక్కముల మత్స్యగిరి, బరిగెల శేఖర్, బరిగెల పుల్లయ్య, బరిగెల రామనర్సయ్య పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్‌న్యూస్ : సువిశాల ప్రాంగణంలో ఫంక్షన్ హాల్ నిర్మించడం ఆనందాయకం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్‌కు నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కొబ్బరి కాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు, చుట్టూ పక్క ప్రాంత ప్రజల సౌకర్యార్థం శుభకార్యాలకు అనువుగా ఉండే విధంగా సువిశాల ప్రాంగణంలో నిర్మించిన ఫంక్షన్ హాల్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి ఫంక్షనల్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఫంక్షనల్ హాల్ కుటుంబ సభ్యులు జక్కలి ముత్యాలు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వట్టికోట శేకర్, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు మాజీ సర్పంచులు జక్కల శీను యాదవ్, జాల వెంకన్న యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బూడిద లింగయ్య, మాధగోని దేవలోకం, సాగర్ల లింగస్వామి, ఎండి అన్వర్, పాలకూరి యాదయ్య నక్రికంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన పద్మశాలి సంఘ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘంకు నూతనగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యుల చేత పదవి ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘ అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన పట్టణ సంఘం అధ్యక్షులుగా కాటబత్తిని ఆంజనేయులు మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణంలో భక్త మార్కండేయ గుడి నిర్మించడం మా కార్యవర్గ ముఖ్య ఉద్దేశమని తప్పకుండా మార్కండేయ జయంతి నాటికి అందరి సహకారంతో గుడి నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా విచ్చేసిన అఖిల భారత పద్మశాలి అన్న సత్రం యాదగిరిగుట్ట కార్య నిర్వాహక అధ్యక్షులు కొండ జోగయ్య మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ సభ్యుల అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పట్టణంలో భక్త మార్కండేయ గుడి నిర్మాణానికి కలసికట్టుగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భక్త మార్కండేయ గుడి నిర్మించడానికి మా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. నూతనంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా అంకం రాజేష్, కోశాధికారిగా కోడూరి నరసింహ సంఘ ఉపాధ్యక్షులుగా ఎర్రగుంట్ల వెంకటేష్, బడుగు మల్లేశం, కుసుర్ కర్ నగేష్, గొర్ల గణేష్. సహాయ కార్యదర్శులుగా కుసుమరాజు, ఎర్రగుంట్ల చంద్రశేఖర్, మండల శ్రీనివాస్, గొర్ల జ్యోతి, కార్యవర్గ సభ్యులుగా మెరుగు మధుసూదన్, భీమనపల్లి లక్ష్మీనారాయణ, నామని బాలరాజు, మహేశ్వరం సత్యమ్మ, గుండు నరేందర్, మచ్చ సమ్మయ్య, పులగం భాస్కర్ ఎక్కడ దేవి భాస్కర్, మిరియాల కృష్ణ, తదితరులు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.

# వధూవరుల పరిచయ వేదికకు విశేష స్పందన



కోదాడ, మేజర్‌న్యూస్ : వాసవి క్లబ్ విజయం ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన వధూవరుల పరిచయ వేదికకు విశేష స్పందన లభించిందని క్లబ్ భాధ్యులు గుండా ప్రవీణ్ కుమార్ తెలిపారు. 46 మంది అబ్బాయిలు, 15 మంది అమ్మాయిలు హాజరైనట్లు పేర్కొన్నారు. క్లబ్ నాయకులు పోలా సురేష్, యాదా కిరణ్, చల్లా లక్ష్మీనర్సయ్య, ఇమ్మడి సతీష్ బాబు, సేకు శ్రీనివాసరావు, చిన్న దుర్గా ప్రసాద్, వంగవీటి నాగరాజు, ఓరుగంటి రాము, నవీన్ కుమార్, నిఖిల్, కుక్కడపు బాబు, వైశ్యులు పాల్గొన్నారు.

# దాసి సినిమా సుదర్శన్ ఇక లేడు

## ఐదు అవార్డులు అందుకున్న సుదర్శన్



హాలియా, మేజర్‌న్యూస్ : దాసి సుదర్శన్‌గా ప్రసిద్ధులైన సుదర్శన్ సోమవారం మధ్యాహ్నం గుండె పోటుతో పరమపదించడం చెప్పడానికి చింతిస్తున్నాం. మిర్యాలగూడలో ప్రముఖ ఆర్టిస్ట్‌గా, సాహితీ వేత్తగా సురపరిచితులైన సుదర్శన్ నాగార్జునసాగర్ జూనియర్ కాలేజ్‌లో డ్రాయింగ్ మాస్టర్‌గా పనిచేస్తూ, ఎంతోమంది విద్యార్థులను కళల వైపు, సాహిత్యం వైపు మళ్లించి మంచి నిష్ణాతులను చేశారు. ఆర్టిస్టుగా, సాహితీవేత్తగానే కాకుండానే కాకుండా ఆయన జర్నలిస్టుగా కూడా వివిధ పత్రికల్లో వ్యాసాలు, వార్తలు రాస్తూ ప్రజ్ఞ పాటవాలను నిరంతరం ప్రకటిస్తుండేవారు. సుదర్శన్ ఆయన విదయ వివిధ ప్రజ్ఞ పాటలతో సినిమా రంగాన్ని కూడా ఆయన సులపరిచితులే. ప్రముఖ దర్శకులు కళాకారులు బి.నర్సింగరావు తీసిన అనేక సినిమాలకు ఆయన కళాదర్శకుడిగా కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేశారు. నర్సింగరావు తీసిన దాసి సినిమాకు అందుకున్న ఐదు జాతీయ అవార్డులలో సుదర్శన్ కాస్ట్యూమ్ డిజైనర్‌గా జాతీయ అవార్డు అందుకున్నారు. ఆ తర్వాత జాతి అవార్డులు జూరీలు ఆయన సభ్యులుగా నియమితులయ్యారు. ఇలా అనేక రంగాలలో ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన సుదర్శన్ తన 72 ఏటా తనువు చాలించారు. ఆయన అభిమానులకు శిష్యులకి మిగతా సాయి మిత్రులందరికీ తట్టుకోలేనితన సేవల్ని అందించారు ఆయన గురుత్వంలో అనేకమంది శిష్యులు తయారయ్యిరు. ఇలాంటి మంచి మనసున్న వ్యక్తులు నుటీకొ కోటికో పుడతారు.

# ప్రభుత్వ విప్‌ను కలిసిన చామల కిరణ్ కుమార్ రెడ్డి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఎంపీ అభ్యర్థిత్వానికి సహకరించినందుకుగాను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి చిత్రపటాన్ని చామల కిరణ్ కుమార్ రెడ్డికి బహూకరించారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. యువత కిరణ్ కుమార్ రెడ్డికి అండగా ఉండి భారీ విజయాన్ని అందించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలన్నారు.



# వరి ధాన్యాన్ని ఏ గ్రేడ్‌గా గుర్తించి కొనుగోలు చేయాలి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల వ్యాప్తంగా పండించిన వరి ధాన్యాన్ని ఏ గ్రేడ్‌గా గుర్తించి కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పోచంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, పట్టణ కార్యదర్శి కోడె బాల నరసింహ మాట్లాడుతూ పోచంపల్లి మండల ప్రాంతాన్ని మూసి ప్రాంతం పేరుతో ధాన్యం బి గ్రేడ్‌గా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా బి గ్రేడ్‌గా ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని కానీ పోచంపల్లి మాత్రమే బి గ్రేడ్‌గా కొనుగోలు చేస్తూ రైతులను నష్టపోయే విధంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంటను పోచంపల్లి మండల వ్యాప్తంగా మొత్తం ఏ గ్రేడ్ గానే కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కొనుగోలు కేంద్రాలను అధికారులు ఎప్పుడు పర్యవేక్షిస్తుండాలని వారు అన్నారు. అదేవిధంగా క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించారు. వెంటనే ఈ పంటకు అమలు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, నాయకులు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు బీరువా బహుకరణ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ఎన్నారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల రెండవ తరగతి చదువుతున్న విద్యార్థి ఏనుగు ఆదిత్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు ఏనుగు రామిరెడ్డి - రేవతి దంపతులు పాఠశాలకు బీరువా బహుకరణకై 15 వేల రూపాయలను ప్రధానోపాధ్యాయులు బి.రాజగోపాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పల్సం బిక్షం, కూసుకుంట్ల బిక్షం రెడ్డి, మూసోజు మహేశ్వర చారి, కక్కిరేణి సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరందరూ ఆదిత్య రెడ్డిని ఆశీర్వదించి, రామిరెడ్డి దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులలో తమ పిల్లల పుట్టినరోజు సందర్భంగా దాతృత్వ సంస్కృతి అలవాటు కావాలని అన్నారు. ఇలాంటి సంస్కృతి ఈ ఎన్నారం గ్రామంలో ఇప్పటికే ప్రారంభమైందని, అది మరింత అభివృద్ధి చెందాలన్నారు. రామ్ రెడ్డి గ్రామంలో ఎంతోమందికి ఆదర్శప్రాయలుగా నిలిచారని కొనియాడారు.

# ప్రభుత్వం తక్షణమే రైతు రుణ మాఫీ చేయాలి

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఎండిన వరి పంట పొలాలకు ఎకరాకు 25000 రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన హామీలు 2 లక్షల రుణ మాఫీ, రైతు బంధు ఇవ్వాలని, ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ఎంపీ ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజరిటీతో గెలిపించాలని, ఆయన కోరారు. ఏప్రిల్ 3న భువనగిరిలో నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు హాజరు కానున్నారని పార్టీ శ్రేణులు అత్యధికంగా హాజరు కావాలని, చిరుమర్తి లింగయ్య కోరారు.

### ఎన్నికల నిబంధనల మేరకు ఉమ్మడి జిల్లాలో

# వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల నిబంధనలలో భాగంగా నిబంధనలను ఉల్లంఘించి డబ్బులు అక్రమ తరలింపును నివారించడం కోసం సోమవారం మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ జూకురు సైదులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, పోలీసు సిబ్బంది విజయ్, వెంకన్న, రాము తదితరులు ఉన్నారు.





***చింతపల్లి :*** చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య వారి సిబ్బంది, స్టటిస్టికల్ సర్వీసెస్ టీంతో కలిసి గౌడకొండ్ల రిజర్వాయర్ సమీపంలో వాహనాలు తనిఖీ చేయుచుండగా లోక్‌సభ ఎన్నికల దృశ్య ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా, ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా డబ్బులు తరలిస్తున్న చేత్రియాల సైదారావు, గ్రామం తుమ్మ కోట, రెంటచింతల మండలం, గుంటూరు జిల్లా వ్యక్తి నుండి 1,40,000 రూపాయలను, ఎల్లబోయిన నాగరాజు గ్రామం సుబ్బారెడ్డి గూడెం, మిర్యాలగూడ మండలం, నల్గొండ జిల్లా అనే వ్యక్తి నుండి 99 వేల రూపాయలను స్వాధీనం చేసుకొని పంచనామ నిర్వహించి డిటిఓ నల్గొండకి సేఫ్ కస్టడీ గురించి పంపించడమైనది అని పోలీసులు తెలిపారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### ఎమ్మార్వో రమణారెడ్డి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తెచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని తహసిల్దార్ రమణారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తుంగతుర్తి, గోటిపర్తి, వెలుగుపల్లి, రావులపల్లి గ్రామాలలోనిర్వహించిన ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2,203, బి గ్రేడ్ (కామన్ రకం)ధాన్యానికిమద్దతు2183 ధరను చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతుల దళాలను నమ్మి మోసపోవద్దని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ భీమ్ సింగ్, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం

### నిరుపేదలను ఆదుకోవడంలో డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆదర్శం






చండూర్ మేజర్ న్యూస్ః రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకుల పంపిణీ చేయాలనే ల క్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు జనవరి నెల ఒకటో తేదిన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం సోమవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు లయన్స్‌క్లబ్ ఆఫ్ చండూరు సేవా ఆధ్వర్యంలో నాల్గవ నెల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా లయన్ కొత్తపాటి సతీష్ హాజరై మాట్లాడుతూ జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజానికి ఏదో ఒక సేవ చేయాలనే కోరికతో, సేవే లక్ష్యంగా ముదుకెళ్తున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు సేవలు అభినందనియమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, లయన్ మెంబర్స్ గంజి యాదగిరి, మందడి శంకర్ రెడ్డి, గుంటి వెంకటేశం, డాక్టర్ పోలగోని రమేష్, పున్న వెంకటేశం, సామ రఘుమారెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, గార్లపాటి మహేందర్, వెంకటాచారి, అంజిబాబు, రాపోలు జగదీశ్వర్, రావిరాల రాజు, గాంధీజి విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఐరిస్ విధానాన్ని తక్షణమే ప్రవేశపెట్టాలి

### యల్క సోమయ్య గౌడ్

హుజూర్‌నగర్ మేజర్ న్యూస్ః భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న అనేక మంది కార్మికులు వెల్ఫేర్ బోర్డు కార్డులను కొత్తగా లేదా రెన్యువల్ చేసుకునే సమయంలో వేలిముద్రల కారణం చేత వెల్ఫేర్ కార్డును పొందక కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలను కోల్పోతున్నారని భవన నిర్మాణ కార్మిక సిఐటియు అనుబంధ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఉపాధ్యక్షులు ఉప్పతల నరేష్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ రోజు వారి పనిచేసే భవన నిర్మాణ కార్మికులు చేతి వేళ్లు అరిగి కొత్త కార్డు పొందాలన్నా, రెన్యువల్ చేయించుకోవాలన్నా మీసేవ కేంద్రాలకు వేళ్తే వేలిముద్రలు పడక కొత్త కార్డు లేదా రెన్యువల్‌ను పొందలేకపోతున్నారని, కార్మికులు మరణించిన, పెళ్లిళ్లు, లేదా ప్రసూతి సహాయం లాంటి తదితర సంక్షేమ పథకాలు కార్మికుల కుటుంబాలకు అందకుండా, ప్రభుత్వం భనవ నిర్మాణ కార్మికులకు ఐరిస్‌తో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి కార్డును నూతన, రెన్యూవల్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న, కోశాధికారి కంచుపాటి రాంబాబు, షేక్ ముస్తఫా, తమ్మిశెట్టి రాములు, వల్లపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# జాగటి యాదగిరి మృతి బాధాకరం

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి



కొండమల్లెపల్లి మేజర్ న్యూస్ః మండల కేంద్రానికి చెందిన జాగటి యాదగిరి ఆదివారం గుండె పోటుతో మరణించడం జరిగింది. మరణ వార్త తెలుసుకున్న కొండ మల్లెపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి యాదగిరి నివాసంలో వారి భౌతిక కాయానికి నివాళులర్పించడం జరిగింది. చిన్న వయస్సులో ఇలా హఠాత్తుగా గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం అని అన్నారు. వారి వెంట వచ్చిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా యాదగిరి భౌతిక కాయానికి నివాళులర్పించారు.

# వాసవీ క్లబ్ పీఎస్‌టీ, కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : వాసవీ క్లబ్ పీఎస్‌టీ, కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బండారు వెంకటేశ్వర్లు, రాచర్ల కమలాకర్, పబ్బతి వేణుమాధవ్, లక్ష్మయ్య, వంగవీటి గురుమూర్తి హాజరయ్యారు. గుండా ప్రవీణ్ కుమార్, పోలా సురేష్, యాదా కిరణ్, చల్లా లక్ష్మీనర్సయ్య, ఇమ్మడి సతీష్ బాబు, పైడిమర్రి సతీష్, దుర్గాప్రసాద్, నాగరాజు, సేకు శ్రీనివాసరావు, కుక్కడపు బాబు, వెంపటి ప్రసాద్, ఓరుగంటి రాము, నవీన్ కుమార్, నిఖిల్, విజయ్ కాంత్, రంగారావు, మహంకాళి సత్యనారాయణ, గుండా సోమేశ్వరరావు, వెంకన్న, యాదా శ్రీనివాసరావు, సైదారావు, ఓరుగంటి ప్రభాకర్, యాదా రమేష్, పందిరి సత్యనారాయణ, ఓరుగంటి కిట్టుతో పాటు వైశ్యులు పాల్గొన్నారు.

# చామల గెలుపు నల్లేరు మీద నడకే



శాలిగౌరారం మేజర్ న్యూస్ః భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం నల్లేరు మీద నడకేనని జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాలిగౌరారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేసి మన అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి అంజయ్య, పెరుమాండ్ల నరేష్, బోడ దానయ్య, పల్స సైదులు, టేకుల రమేష్. దేవరకొండ జయరాజ్, వేముల సైదులు, రాపర్తి వెంకటేష్, దాసరి విజయ్, యామగోని వెంకన్న, రెడ్డిమల్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



మునుగోడు, మేజర్‌న్యూస్ : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలి ఏపియం డి.మైసేశ్వరరావు అన్నారు. సోమవారం మండలం లోని కోరటికల్‌లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సంఘం అధ్యక్షురాలు భారతమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తీసుకొని రావాలన్నారు. తాలు, మట్టి పెళ్ళలు లేకుండా తూర్పరా పట్టాలన్నారు. రైతులు పొలం వద్దే ధాన్యాన్ని అరబెట్టు కోవాలన్నారు. ప్రభుత్వ మద్దతు ధర గ్రేడ్ 1 వరి రకానికి రూ.2203, బి.గ్రేడ్ వరి రకానికి రూ.2183 చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈఓ దుర్గ భవాని, వెలుగు సీసీ శ్రీనివాస్, వివోఏ రోజా, ట్యాబ్ ఆపరేటర్ రామలింగం, కమిటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు



కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గుండ్ల సింగారం, దిర్శనపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాన్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర ఏ గ్రేడ్ 2203, బి గ్రేడ్ 2183 రూపాయలను పొందుతూ, ఆరబెట్టిన నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు నిర్వహణ దారులకు సహకరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, మండల వ్యవసాయ అధికారి మురళి, ఆర్ఐ ప్రసాద్, ఏపిఎం కర్ణాకర్, సిసి ముత్తయ్య, సరస్వతి, కొనుగోలు నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** సోమవారంన చింతపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రమును మండల



తహిసిల్దార్ పి.విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతపల్లి మండలంలోని రైతులు ఈ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు. ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వారు సూచించారు. వీరి వెంట ఆర్ఐ.యాద య్య, ఏ.నర్సింహ్మా, ఎం.మౌనిక, సంఘ కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి, సంఘ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

**అడ్డగూడూరు :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని ఎంపీడీవో శంకరయ్య కోరారు.



సోమవారం మండలకేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వరి 'ఏ' గ్రేడ్ ధాన్యానికి రూ.2,203, 'బి' గ్రేడ్ ధాన్యానికి రూ.2,183గా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమంలో ఏపిఎం వెంకటేశ్వర్లు, సీసీలు యాదయ్య, ప్రసాద్, మహిళ సంఘం సభ్యులు వీరలక్ష్మి, లక్ష్మి, కవిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

**బీబీనగర్ :** రైతులు పండించిన వరి ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు



కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారీలకు అమ్మకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకరావా లని రైతులకు సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం మార్కెటింగ్ సునీల్ రెడ్డి, జిపి స్పెషల్ అధికారి ఉషా,ఏపిఎం శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి ఇందిర,సిసి శ్రీలత, వివోఏలు, గ్రామ సంఘం కమిటి సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

**శాలిగౌరారం :** శాలిగౌరారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రేఖల లక్ష్మయ్య, మార్కెట్ కార్యదర్శి చీనా నాయక్‌లు కోరారు. సోమవారం శాలిగౌరారం వ్యయసాయ మార్కెట్ యార్డ్‌తో పాటు తిరుమలరాయిని గూడెం, అడ్లూర్, మాధారం, ఊట్కూర్‌లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఐకెపి ఆధ్వర్యంలో బైరవునిబండ, గురజాల, రామాంజపురం గ్రామాలలో ఎపిఎం జానకి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శుభ్ర పరిచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఆధార్ కార్డు, భూమి పట్టా పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ జీరాక్స్‌లు మొబైల్ నెంబర్‌ను కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులకు అందజేయా లన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో నిమ్మల ఆంజనేయులు, ఏఈఓ శ్రవణ్ కుమార్ రెడ్డి, తాల్లూరి మురళి, సిబ్బంది యారల పద్మ, కేంద్రం ఇంఛార్జీ కర్నాటి శంకర్, చిలుకూరు సుమన్, హమాలీ, సంఘం అధ్యక్షులు బట్ట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండారు శేఖర్, కార్యదర్శి నిమ్మల యాదయ్య పాల్గొన్నారు.

**కొండమల్లెపల్లి :** మండల కేంద్రంలో పెండ్లిపాకల, చిన్న అడిశర్లపల్లి గ్రామాలలో సోమవారం నాడు రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలుల కేంద్రాలను ఏఓ ఎస్ వెంకన్న తో కలిసి డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రైతులు ధాన్యం అమ్మడానికి దూర ప్రాంతాలకు వెల్లకుండా గ్రామాల్లోనే కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దని సూచించారు. ఏ గ్రేడ్ 2203, బి గ్రేడ్ 2183 ఉందన్నారు. తేమ శాతం 17 ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్యాంసుందర్‌రెడ్డి, కార్యద ర్శి పల్లా తిరుపతిరెడ్డి, సిబ్బంది కె. పాపిరెడ్డి, నరేష్, లక్ష్మణ్, హరి, అంజి, రైతులు ఏరుకొండ రాము, మధు నాయక్, హర్యా నాయక్, నారాయణ, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.



**మోత్కూరు :** ప్రభుత్వం రైతు సేవా సహకారం సంఘం ఐకెపి కేంద్రాల ద్వారా



ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకారం అధికారి ప్రవీణ్ కుమార్ కోరారు. సోమవారం స్థానిక రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడు వరి ధాన్యం రూ. 2203, బి గ్రేడ్ కు 2183, రూపాయలను ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబోసి పెల్లా, తాలు లేకుండా శుభ్రపరిచి నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యంను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. మండలంలోని ముషిపట్ల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను తహసిల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో మనోహర్ రెడ్డి ప్రారంభించారు. నాణ్యత గత ధాన్యమును కొనుగోలు కేంద్రంనకు తీసుకువచ్చి ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధర పొందవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి శ్రీనివాస్, వ్యవసాయ అధికారి కె స్వప్న, ఏపిఎం వెంకటేశ్వర్లు, రంజిత్ కుమార్, ఏఎంసి, పిఎసిఎస కార్యదర్శులు ఉమామహేశ్వర్, కె వరలక్ష్మి, సిసి కె అండాలు, వివో ఎస్సే మౌలాబి, బి దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**చిలుకూరు :** మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న రబి ధాన్యం



కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో రెమిడాల ధ్రువ ఉమార్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రబి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మార్వో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, దళారుల వద్ద మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్ర యించి గిట్టుబాటు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దుర్గాప్రసాద్, ఆర్ఐ సీతయ్య, సీసీలు కె గురుమూర్తి, స్వరూప, కోటేశ్వరి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

**నాగారం :** నాగారం మండల కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు



చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగారం మండల తహశిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శోభారాణి, సిసి రామయ్య, వివో విజయలక్ష్మి, సుగుణమ్మ, రైతులు జాజుల వీరయ్య, మంగదుడ్ల దశరథ, పాల్వాయి పరశురాములు, ఆకారపు శ్రీను, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లీం సోదరులకు రంజాన్ తోఫా పంపిణి

– ఇంతియాజ్




భువనగిరి, మేజర్‌న్యూస్ ః పవిత్ర రంజాన్ సందర్బంగా భువనగిరి పట్టణంలోని పేద ముస్లీం సోదరులకు మైనార్టీ వెల్ఫేర్ సొసైటి జిల్లా ఆద్యక్షులు ఇంతియాజ్ ఆద్వర్యంలో అందించడం జరిగినది.గత వారంలో కూడ సుమారు రూ॥2లక్షల విలువ గల నిత్యావసర సరుకులను అందించారు.రెండవ సారి కూడ సూమారు రెండు లక్షల విలువ గల నిత్యావసర సరుకులను అందించడం జరిగినది. ఈ సందర్బంగా సంఘం అధ్యక్షులు ఇంతియాజ్ ఆద్వర్యంలో మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైద్రాబాద్‌కు చెందిన వారి సహకారంతో పంపిణీ చేసారు.ఆనంతరం ఇంతియాజ్ మాటలాడుతు ఈ పవిత్ర రంజాన్ పండుగను ప్రతి పేద ముస్లీం కూడ సంతోషంగా జరుపుకోవాలన్న మంచి మనస్సుతో హైద్రాబాద్‌కు చెందిన మేరాజ్ గ్రూప్ వారు అందించడం జరిగినదని తెల్పారు.ఆనంతరం భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యాలయం మథర్ థెరిసా హైస్కూల్‌కు చెందిన కరస్పాండెంట్ సురేష్ కుమార్ మాటలాడుతు ఈ పవిత్ర రంజాన్ పురస్కరించుకుని స్వచ్చందంగా నిత్యావసర సరుకులను అందజేస్తున్న ఇంతియాజ్, ఇస్తీయాక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమములో టీజేయూ జిల్లా అధ్యక్షులు ఎండీ శానూర్ బాబా, సొసైటీ ఉపాధ్యక్షులు ఇస్తీయాక్, సయ్యద్ రఫీక్ అహ్మద్, కామ్రాన్ హుస్సేన్, ఎండీ సలీం, ఎండీ గయాజ్, ఎండీ సిరాజ్ పాల్గోన్నారు.

# ఘనంగా సరస్వతి విద్యా మందిర్ 40వ వార్షికోత్సవం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ 40వ వార్షికోత్సవాన్ని ఆదివారం పురపాల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఎంఈఓ గుర్రం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ నోముల గణేష్, ప్రైవేటు పాఠశాలల మండల పరిరక్షణ సమితి అధ్యక్షులు బండి యాదగిరి గంజి బసవలింగం, కుడికాల దశరథ, ట్రస్మా జిల్లా అధ్యక్షులు పగడాల జలంధర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జిల్లా కోశాధికారి నోముల బసవ రెడ్డి పట్నం కృష్ణకుమార్ వనం వెంకటేశం మండల అధ్యక్షులు వంగూరి పాండు ప్రధాన కార్యదర్శి భాస్కరాచారి కోశాధికారి ఎడ్ల తిరుమల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం మండలంలో క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ దేశభక్తి భావాలను పెంపొందిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.పాఠశాల దినదినాభివృద్ధి చెందాలని మంచి భవిష్యత్తు కలిగిన విద్యార్థులు తయారు కావాలని ఆకాంక్షించారు .పాఠశాల చైర్మన్ సింగన బోయిన సత్యనారాయణ, ప్రిన్సిపాల్ నామిని భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ దేశభక్తి సంభందిస్తూ శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించేలా క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రతిభ కనబరిస్తున్నారని, అభ్యసించి విద్యార్థులు దేశ విదేశాలలో వివిధ రంగాలలో స్థిరపడి దేశ అభివృద్ధిలో భాగస్వాములు అయ్యారన్నారు పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అతిథులకు ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కటికిరెడ్డి దామోదర్ రెడ్డి, సోమవరపు లక్ష్మి నారాయణ, దేవరకొండ దయాకర్, శ్రీహరి, లత తదితరులు పాల్గొన్నారు.



## మతవిద్వేషాలను రెచ్చగొట్టే మతోన్మాదం పార్టీలకు

# పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి

### సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను



మునుగోడు, మేజర్‌న్యూస్ : మతవిద్వేషాలను రెచ్చగొట్టే మతోన్మాదం పార్టీలకు పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను అన్నారు.సోమవారం మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెల్లం శివయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్నికలలో కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఓటు అనే ఆయుధం ద్వారా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా అట్టి కార్మిక చట్టం రద్దు చేస్తూ నాలుగు కోడులుగా విభజించటం సమంజసం కాదన్నారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో ఓటు ద్వారా సమాధానం చెప్పాలన్నారు.కార్మికులకు పని వద్ద ఎలాంటి ప్రమాదాలు జరిగినా ప్రమాద బీమా క్రింద 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలన్నారు. మత్స్యకారులకు ఇచ్చినట్టుగా ప్రతి కార్మికునికి టు వీలర్ సైకిల్ మోటార్ వాహనాన్ని ఇవ్వాలని గతంలో పెండింగులో వివిధ రకాల ఉన్న బిల్లులు ఎక్స్గ్రేషియా ఇతర ఇతర పెండింగ్ బిల్లులు వెంపడే పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పు నరసింహ, దొమ్మాటి గిరి, యాసరాని వెంకన్న, బొల్లు సైదులు, భీమనపల్లి స్వామి, డి.నగేష్, ఉప్పు రమణయ్య, వి.ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన ప్రధాని నరేంద్ర మోడి

### కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్

నడిగూడేం, మేజర్‌న్యూస్ : 2014 ఎన్నికల్లో బీజేపీ అధికారం లోకి వస్తే ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రచారం చేసుకొని అధికారం లోకి వచ్చాక ఇచ్చిన హామీని విస్మరించి నిరుద్యోగులనప్రధాని నరేంద్ర మోడి మోసం చేసారని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ విమర్శించారు.సోమవారం మండల కేంద్రం లో అంబేద్కర్,బాబు జగ్జీవన్ విగ్రహాల వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు.10 కోట్ల ఉద్యోగాలు ఇవ్వవల్సిన మోడి ప్రభుత్వం ఇవ్వకుండా నిరుద్యోగం పెంచిందన్నారు.10 సంవత్సరాల పాలన మోడి దేశానికి చేసింది ఏమీ లేదన్నారు.రాష్ట్ర పతి దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళ కావడం తో అనేకసార్లు అవమానాలకు గురి చేసారన్నారు. జరగబోయే పార్లమెంటుఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలనికాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ వార్డు సభ్యులు ఏలుగూరి నాగరాజు,గ్రామ శాఖ సహాయ కార్యదర్శి జూలురు వీరా చారి,ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు కాసాని గోపినాథ్,గుంజా మురళి,దాసరి రవి,విజయ్,వంశీ,శ్రీకాంత్,వంశీ దినేష్,మహేష్, గోపి,భాను తదితరులు పాల్గోన్నారు.

# అబాకస్‌లో గోల్డ్ మెడల్స్ సాధించిన పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

నడిగూడేం,మేజర్‌న్యూస్:అబాకస్,వేదిక్ మ్యాథ్స్ లో పబ్లిక్ స్కూల్ విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించినట్లు పాఠశాలప్రిన్సిపల్ బుస్సా సులోచన తెలిపారు. పాఠశాలకు చెందిన కి రిషిత,ముకేష్, వృషిత్, గోల్డ్ మెడల్స్,సాయి, పనేత్ర, శ్రీజా, ఇందు,లు సిల్వర్ మెడల్స్ సాదించారు. గణితం పై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వల్లే విద్యార్థులు ఈ విజయం సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సంధ్రర్భంగా విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు వీరయ్య,హర్ష, మల్లిఖ పాల్గొన్నారు.

## దేశం కార్పోరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లకుండా ఉండాలంటే

# మతోన్మాద బిజేపీని ఓడించాలి

### సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకుబ్

గరిడేపల్లి మేజర్ న్యూస్ః గరిడేపల్లి మండలంల కీతవారిగూడెం గ్రామంలో సీపిఎం పార్టీ ప్రజా సంఘాల ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ మాట్లాడుతూ కమ్యునిస్టులు బలహీన పడటం మూలాన దేశం ఆర్థికంగా వెనకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వామపక్షాలు బలంగా ఉన్నట్లయితే రైతులకు గిట్టుబాటు ధర, నిరుద్యోగ సమస్య, అందరికీ విద్య ఉద్యోగం అందుబాటులో ఉండేవని, ఈ రోజు ఇవన్నీ కోర్పోరేట్ శక్తు చేతుల్లో ఉన్నాయన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మతోన్మాద బిజెపిని ఓడించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, రాచమళ్ల రామస్వామి, బొల్లెపల్లి శ్రీనివాస్ బొమ్మకంటి వెంకయ్య, ఇండ్ల శ్రీనివాస్, దొంతగాని వెంకటేశ్వర్లు, జట్టు కొండమట్టయ్య, జట్టు కొండ వెంకటేశ్వర్లు, వెంకన్న, లక్ష్మయ్య, దోసపాటి బిక్షమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో నల్గొండ పార్లమెంట్ సన్నాహక సమావేశం

### మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణానాయక్

గరిడేపల్లి మేజర్ న్యూస్ః గరిడేపల్లి మండలం నుండి నల్గొండ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం సన్నాహక సమావేశానికి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుండి గ్రామ శాక అధ్యక్షులు ముఖ్య నాయకులు నల్గొండ బయలుదేరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కంచర్ల కృష్ణారెడ్డి విజయమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కంకణ బద్దులై పనిచేయాలని కారు గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి, మాజీ సర్పంచ్ గాలి రామకృష్ణ, నకిరేకంటి ప్రసాద్, సైదా నాయక్, నల్లపాటి భాస్కర్, ఎంపిటిసి కడప ఇషాక్, మొలకలపల్లి రవి ముఖ్యనాయకులు నరేందర్‌నాయక్ బాబు నాయక్, శంకర్ నాయక్, భాణవతు సైదా నాయక్, చామకూరి అంజి పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి వైద్యం శిభిరం

గుండాల మేజర్ న్యూస్ః గంగాపురం బురుజుబావి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి వైద్య శిభిరం మన తెలంగాణ గుండాల పశువులకు వచ్చే సీజన్ వ్యాధుల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల పశు వైధ్యాధికారి డాక్టర్ ప్రత్యూష అన్నారు. పశువుల లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సుమారుగా 300 పశువులకు టీకాలు వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైధ్యాధికారి డాక్టర్ యాకూబ్ , విఏ ప్రవీణ్, గోపాలమిత్ర గోవింద్, నరేష్, శ్రీను, కృష్ణ, శేఖర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పిఓ, ఏపిఓలకు ఎన్నికల శిక్షణ కార్యక్రమం

నిడమనూర్, మేజర్‌న్యూస్ ః నల్లగొండ పదమూడవ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాగార్జున సాగర్ అసెంబ్లీ సెగ్మెంట్ నందు పనిచేయూ పిఓ, ఏపిఓలుగా నియమింపబడిన వారికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధిచి ఏప్రిల్ 1,2 తేదీలలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిడమనూరు ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ శ్రీనివాసు సమీక్షించి, వారందరికి ఎన్నికలు నిర్వహణకు సంబంధించిన సలహాలు, సూచనలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో పనిచేయు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుట కోసం ప్రత్యేక సెలవు దినం ఇవ్వడం జరిగిందని తెలిపి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు కృష్ణయ్య, జయశ్రీ, యాదగిరి, కిరణ్, ఎంఈఓ రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ పార్లమెంటరీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని మర్యాద పూర్వకంగా కలిసినట్లు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి తెలిపారు. ఎంపీ అభ్యర్థికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించినట్లు తెలిపారు.

### ఎన్నికల సందర్భంగా ప్రిటింగ్ ప్రెస్ నిర్వాకులతో

# రెవిన్యూ ఆదనపు కలెక్టర్ బెన్ షాలోమ్



భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రిటింగ్ ప్రెస్ నిర్వాకులు ఎన్నికల నియామావళికి అనుగుణంగా వ్యవహరించాలని జిల్లా రెవిన్యూ ఆదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ తెల్పారు. ఈ సందర్భంగా తన చాంబర్‌లో సమావేశ మై మాటలాడుతు ఎన్నికల ప్రవర్తాన నియామావళి అమలులో ఉన్నవందున జిల్లాలోని ప్రిటింగ్ ప్రెస్ నిర్వాకులు 1951 ప్రజా ప్రాతినిద్యం చట్టంలోని 127-ఏ సెక్షన్ ప్రకారం ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా లోబడి రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రిని ముద్రణ చేయాలని,ఎన్నికల నోటిఫికేషన్ తేది సమాపిస్తున్నందున వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీల సామాగ్రి ముద్రణకు ప్రిటింగ్ ప్రెస్‌లకు వస్తారని,అయితే అనుమతి పోందిన వాటినే ముద్రించాలని తెల్పారు.అందుకు పార్టీలు తాము ప్రచరించవలసిన వివరాలకు సంబందించిన అంశాలను నిర్ణిత ప్రోఫార్మాలలో సమర్పించాలని, అట్టి వాటిని పరిశీలించిఅనుమతించడం గాని తిరస్కరించడం గాని జరుగుతుందని తెల్పారు.పోస్టర్లుచకరపత్రాలు ఇతర ఎన్నికల సామాగ్రి ముద్రించుటకు ముందుగా ఇద్దరు వ్యక్తులు తనకు పబ్లిషర్ తెలిసినట్టుగా దృవికరిస్తు ఇచ్చిన డిక్లరేషన్ కాపి రెండు పత్రాలను పబ్లిషర్ నుండి పోందిన తరువాతనే ప్రింటర్ ముద్రణకు చర్యలు చెపట్టాలని అన్నారు. ప్రిటింగ్, పబ్లిషర్ పేరు లేకుండ ముద్రించిన పోస్టర్లు, కరపత్రాలు, ఇతర సామాగ్రిని ముద్రించిన, నిర్దేసించిన సంఖ్యకు మించి ముద్రించిన ఎన్నికల ప్రవర్తనా నియామావళిలోని ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం చర్యలకు గురి కావలసి ఉంటుందని తెల్పారు. ఈ కార్యక్రమములో ఎన్నికల విభాగం సూపరిండెంట్ నాగేశ్వర చారి శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

# నేషనల్ ఒలంపియాడ్‌లో 7వ స్థానం సాధించిన నెమ్మాది శ్రీహాన్

కోదాడ, మేజర్ న్యూస్ : నేషనల్ ఒలంపియాడ్‌లో నెమ్మాది శ్రీహాన్ 7వ స్థానం సాధించాడు. పట్టణానికి చెందిన శ్రీహాన్ స్థానిక నారాయణ విద్యా సంస్థలలో 4వ తరగతి చదువుతున్నాడు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శ్రీహాన్‌కు మెమొంటో, సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహాన్‌తో పాటు తల్లిదండ్రులను పలువురు అభినందించారు.



# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వచ్చిన ఆదాయం 41,93,233.

### పద్మశాలి యువజన సంఘం అధ్వర్యంలో

# రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో పద్మశాలి యువజన సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో బాగంగా సోమవారము 4వ రోజు సూపర్ 9 వచ్చిన జట్లకు మ్యాచ్‌లు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ సూరపల్లి రమేష్ హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. అదేవిధంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ షీల్డ్‌లను బహూకరించారు. ఈనెల 2న సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్ లు నిర్వహించనున్నట్లు, గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.25000లు, రెండవ బహుమతి రూ.12000లు, షీల్డ్ లను,మ్యాన్ ఆఫ్ ధి సిరీస్ ఇవ్వనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు పద్మశాలి యువజన సంఘం వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం గౌరవ సలహాదారులు భోగ స్వామి, గౌరవ అధ్యక్షులు సురపల్లి రాము పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి యుగెందర్,ఉపద్యక్షులు రుద్ర చందు,ప్రధాన కార్యదర్శి అడేపు అరవింద్, సహాయ కార్యదర్శి అటిపాముల ధర్మేందర్, కోశాధికారి సురపల్లి జగదీష్, మదినాల మహేష్, ఎలే శివశంకర్, సంఘ సభ్యులు గంజి నరేందర్, పాలది సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో పండ్ల పంపిణీ



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంచి పెట్టారు. వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యభామ సమేత రుక్మిణి వేణుగోపాలస్వామి కళ్యాణం

### స్వాములచే ప్రవచనాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : బ్రహ్మోత్సవాల భాగంగా 6వ రోజు గోడకొండ్ల గ్రామంలోని కొండపైన ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి రోజు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం కొండపైన శ్రీ సత్యభామ సమేత రుక్మిణి వేణుగోపాల స్వామి కళ్యాణము వేద బ్రాహ్మణులచే కన్నుల పండుగగా నిర్వహించారు. వైష్ణవ సంప్రదాయం ప్రకారం ప్రతిరోజు కొండపైన కార్యక్రమాలు నిర్వహించినట్లు పూజారి. శ్రీనివాసాచారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం మా నాన్నగారు రామాచారి ప్రతిరోజు ఉదయం గ్రామము నుండి పైకి బిందెలలో నీళ్లు తీసుకెళ్లి పూజా కార్యక్రమములు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నిర్వాహకులు ఊరే లక్ష్మణ్ దంపతులను మరియు కమిటీ సభ్యులను స్వామీజీలు, పూజారులు ఆశీర్వదించారు. ఊరే లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు, బండారు సీతారాములు దంపతులు, నాగేష్ దంపతులు అంగిరేకుల గోపాల్ లక్ష్మమ్మ దంపతులు, వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు

### డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరరావు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అంకితభావంతో పనిచేసినప్పుడే ఉద్యోగులు గుర్తింపు పొందుతారని డిప్యూటీ తాసిల్దార్ నాగేశ్వరరావు అన్నారు. సోమవారము ఎంపీడీవో కార్యాలయంలో ఏఎస్ఓ నర్సిరెడ్డికి ఉద్యోగ విరమణ సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి దంపతులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి మోమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 11 ఏళ్ల సుదీర్ఘకాలంగా పనిచేసే అందరి మన్ననలు పొందారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి, ఏఆర్ఐ నరసింహారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సైదిరెడ్డి, ఏఈఓ నరేష్, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి, కరుణాకర్, కృష్ణ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని గౌస్ కొండ గ్రామంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సోమవారము కాంగ్రెస్ పార్టీ నాయకుడు మునుకుంట్ల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు అక్బర్ ,ఉపాధ్యక్షుడు అజ్గర్, ఇబ్రహీం, జానీ, రహీం, చాంద్ పాషా, సమద్,మాజీ సర్పంచ్ లింగాల నరసింహ, మర్రి పాండు రెడ్డి, వంగూరి రవి, దోసపాటి రవి, మల్లేష్ గౌడ్, తస్వాన్ రెడ్డి, రహన్యా రెడ్డి, వంశీ, శ్రావణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

